

సూర్య
దిన పత్రిక
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 6 అక్టోబరు 2025 పేజీలు 8


# మెరుగైన వసతులతో కూడిన న్యాయస్థానాల ద్వారా అందరికీ న్యాయ ఫలాలు..

## తెలంగాణ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ ....

**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో రూ.81 కోట్ల వ్యయంతో, 20 ఎకరాల స్థలంలో నూతనంగా నిర్మించనున్న 10ం2 కోర్టు(పోక్సో, ఫ్యామిలీ కోర్టు కాంప్లెక్స్ తో కలిపి) భవన సముదాయానికి తెలంగాణ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ ఆన్లైన్ ద్వారా శిలా ఫలాకాన్ని ఆవిష్కరణ చేయగా, హై కోర్టు న్యాయమూర్తులు అనిల్ కుమార్ జూకంటి, మాధవి దేవి భూమి పూజ, శంఖుస్థాపన చేశారు. శంకుస్థాపనకు ముందు వనపర్తి జిల్లాకు విచ్చేసిన ముఖ్య అతిథులు హై కోర్టు న్యాయమూర్థులకు ఆర్ అండ్ బీ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ రావుల పూల మొక్కలు ఇచ్చి సాధారంగా ఆహ్వానం పలికారు. అనంతరం శంకుస్థాపన ప్రదేశంలో న్యాయమూర్తులు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. కోర్టు భవన నిర్మాణ ప్రాంగణంలో ముఖ్య అతిథులు మొక్కలు నాటారు ముఖ్య అతిథులతో పాటు రిటైర్డ్ జడ్జి, తెలంగాణ ఈఆర్సీ ఛైర్మన్ డి నాగార్జున, వనపర్తి జిల్లా న్యాయమూర్తి ఎం ఆర్ సునీత, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ రావుల, హైకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, పీ పీ కిరణ్ కుమార్ ఉన్నారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ నూతన న్యాయస్థానాల్లో మెరుగైన వసతులతో అందరికీ న్యాయ ఫలాలు దక్కాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. పవిత్రమైన విజయదశమి పర్వదినాల సమయంలో వనపర్తి జిల్లాలో నూతన కోర్టు భవన నిర్మాణానికి






శంకుస్థాపన చేసుకోవడం ఆనందకర విషయమని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి కోర్టు నిర్మాణం త్వరగా పూర్తి కావాలని ఆకాంక్షిస్తూ అందరికీ అభినందనలు తెలియజేశారు. శంకుస్థాపన అనంతరం జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన సమావేశంలో హైకోర్టు న్యాయమూర్తులు సభను ఉద్దేశించి మాట్లాడారు. జస్టిస్ అనిల్ కుమార్ జూకంటి మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో నూతన కోర్టు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం శుభ పరిణామం అన్నారు. న్యాయవ్యవస్థలో ప్రజలందరికీ న్యాయం చేకూర్చడం కోసం మంచి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవడం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఇప్పుడు న్యాయవ్యవస్థను బలోపేతం చేసే దిశగా నిర్మిస్తున్న ఈ నూతన కోర్టు కాంప్లెక్స్ అందరి ప్రయోజనాలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ నూతన కోర్టు భవన నిర్మాణం కోసం అందరి కృషి ఉందన్నారు. అదేవిధంగా జిల్లాలో లీగల్ లిటరసీ కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. జస్టిస్ మాధవి మాట్లాడుతూ తాను ఉమ్మడి పాలమూరు జిల్లా ఆడబిడ్డ నే అని చెబుతూ, వనపర్తిలో సంస్థానాదిషుల కాలం నుంచే న్యాయస్థానాలు ఏర్పాటు చేసి ప్రజలకు న్యాయం అందించే వ్యవస్థ ఉందని చెప్పారు. నూతన కోర్టు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి అడగులు పడడంలో వనపర్తి బార్ అసోసియేషన్ సభ్యులు అయిన తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృషి ఉందన్నారు. దేవాలయం లాంటి ఈ కోర్టు భవనంలో ప్రతి ఒక్కరికి న్యాయ ఫలాలు అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.


మిగతా 2లో


# ట్రాఫిక్ నియంత్రణను పరిశీలించిన ఎస్పీ.డీ. జానకి



**పాలమూరు సూర్య న్యూస్:** దసరా సెలవులు ముగిసిన నేపథ్యంలో బాలానగర్ హైవేలో ట్రాఫిక్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను ఎస్పీ.డి.జానకి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దసరా పండుగ సెలవులు ముగియడంతో జిల్లా నుండి హైదరాబాద్ దిశగా ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగిందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని బాలానగర్ టౌన్‌లో, హైవే 44 పై జరుగుతున్న ఫ్లైఓవర్ పనుల కారణంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రద్దీ సమయాల్లో వాహనాల కదలిక సజావుగా జరిగేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్‌లు, పహారా ఏర్పాట్లు సమర్థంగా అమలు చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో బాలానగర్ ఎస్ఐ లెనిన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలి:

## - ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పార్టీ నాయకులు కార్యకర్తలకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని ఆదివారం పటేల్ ప్రభాకర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో మల్దకల్ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలకు ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... త్వరలోనే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. త్వరలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ రానుందని, అందుకు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పని చేసి ఎంపిటిసి, జెడ్పిటిసి, సర్పంచుల అభ్యర్థులను గెలిపించి భవిష్యత్తులో గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. – ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: మల్దకల్ మండల మండల ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ మన మండలం మన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎమ్మెల్యే బలపరిచిన అభ్యర్థిని గెలిపించి మన గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు వై సత్యారెడ్డి, వై రాజారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపీపీ పెద్ద వీరన్న, నాయకులు మాజీ ఎంపిటిసి, చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, పెద్దొడ్డి రాజు, మహేష్, మాజీ సర్పంచులు ప్రతాప్, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శివరాం రెడ్డి, నాయకులు



పెద్దపల్లి సీతారాం రెడ్డి, శేషంపల్లి నరసింహులు, రమేష్ రెడ్డి, విక్రసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, సవరన్న, తూమ్ కృష్ణారెడ్డి, మద్దెల బండ నారాయణ, ప్రభాకర్, పరుష, తిమ్మరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్రెడ్డిపల్లి లో స్వర్గీయ మాజీ కేంద్ర కార్మిక శాఖ మంత్రి జయంతి వేడుకలు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిదిలోని మల్ రెడ్డి పల్లి గ్రామంలో స్వర్గీయ కేంద్ర మాజీ కార్మిక శాఖ మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా)96 వ జయంతి సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఉజ్వల సంఘం అధ్యక్షులు బండి రమకాంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హనుమంతు మాట్లాడుతూ కాకా హైదరాబాదులో ఎన్నో కార్మికుల కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. అదేవిధంగా పెన్షన్ వ్యవస్థ తెచ్చిన వ్యక్తి కాక వెంకట స్వామి అన్నారు.అయితే వాళ్ల కుటుంబంలో గడ్డం వివేక్ ,రాష్ట్ర మంత్రిగా అదేవిధంగా వాళ్ళ అన్న గడ్డం వినోద్ బెల్లంపల్లి ఎమ్మెల్యే అదే విధంగా వాళ్ళ మనుమడు గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి ఎంపీ గా కొనసాగుతున్నారన్నారు .వాళ్లు వాళ్ళ ఇంటిలో ఇన్ని పదవులు అనుభవిస్తున్నారంటే ప్రజలకు వాళ్ళ మీద ఉన్న నమ్మకం అని కొనియాడారు.ఇట్టి కార్యక్రమంలో మల్రెడ్డిపల్లి శ్రీనివాసు ,మహేష్ ,సీఎం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండల పరిధిలోని యన్మన్ గండ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000-01విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు సమావేశమై ఆనాటి తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.. నాడు చదువు చెప్పిన గురువులు నర్సిములు,దేవదాస్,జానకి రాములు,సిద్ధిలింగం,మజహార్,ఇందిరా దేవి,అర్జున్ రామలింగంలను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో 2000-01 బ్యాచ్‌కి చెందిన రాము, రామకృష్ణ రెడ్డి, వీరేష్, అబ్దుల్, కాశీం, సాధత్, వెంకటయ్య, వెంకటేష్, కృష్ణ, రాజేందర్, గాయత్రి, శివలీల, జ్యోతి, ప్రసన్న, మంజుల, మధు, శ్రీనివాస్, శేఖర్, షాజీల్, రావేందర్, సత్యం, బ్రమ్మచారి, శ్రీశైలం, రామాచారి, శ్రీను, నసీర్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



**గండీడ్ మేజర్ న్యూస్:** వెన్నచేడ్ గ్రామం అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా మైసగళ్ల గోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా దొడ్డే ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్,సాయికుమార్, కోశాధికారిగా పెద్దాపురం కృష్ణ, సోషల్ మీడియా ఇన్చార్జ్ వడ్ల శ్రీనివాస్,దొడ్డి కేశవులు లను గ్రామ పెద్దలు,యువకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు యస్ ఐ వై. భాగ్యలక్ష్మి రెడ్డి...



**మక్తల్ సూర్య న్యూస్ :** జిల్లా యస్ పి డాక్టర్ వినీత్ ఐ పి యస్ ఆదేశాల మేరకు పట్టణ కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. ఆదివారం బస్టాండు ప్రధాన చౌరస్తాలలో మక్తల్ పోలీసులు ఆనంద్, శ్రీహరి లు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది.అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు.పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మెరుగైన వసతులతో కూడిన న్యాయస్థానాల ద్వారా అందరికీ న్యాయ ఫలాలు.. తెలంగాణ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆపరేష్ కుమార్ సింగ్ ....

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి లో నూతన కోర్టు భవన నిర్మాణానికి అడుగులు పడటం శుభపరిణామం అని, ఇది తనకు ఎంతో మరచిపోలేని రోజు గా చెప్పారు. దేవాలయం లాంటి న్యాయస్థానంలో అందరికీ న్యాయ ఫలాలు అందాలని ఆకాంక్షించారు.రిటైర్డ్ జడ్జి, తెలంగాణ ఈ ఆర్ సి చైర్మన్ నాగార్జున మాట్లాడుతూ వనపర్తి లో నూతన కోర్టు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం ఆనందంతో పాటు భావోద్వేగానికి గురిచేస్తుందన్నారు. న్యాయవ్యవస్థలో ప్రతి ఒక్కరికి న్యాయాన్ని చేకూర్చేందుకు ఇంకా మౌలిక సదుపాయాలను మెరుగు ప్రర్చాల్సిన అవసరం ఉందన్నారు. తాను వనపర్తి లో పుట్టి పెరిగి వనపర్తి బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఉండి ఈరోజు అనేక హోదాల్లో పనిచేసినట్టు గుర్తు చేసుకున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి సంస్థానాదీషుల కాలం నుంచే కవులు కళాకారులకు పుట్టినిల్లు అని చెప్పారు. తిరుపతి వేంకటకవులను సైతం సత్కరించిన చరిత్ర వనపర్తికి ఉందని చెప్పారు. ఈరోజు నూతన కోర్టు భవన నిర్మాణంలో భాగంగా పోలీసుశాఖకు అవసరమైన సదుపాయాల గురించి న్యాయమూర్తి మాధవి దేవిని కోరగా ఆమె సానుకూలంగా స్పందించినట్లు చెబుతూనే ఆమెకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వనపర్తి బార్ అసోసియేషన్ తరపున ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా లీగల్ అథారిటీ సెల్












కార్యదర్శి రజిని, న్యాయమూర్తులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు, ఇతరులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి జి కవిత జిఎంఆర్



**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** చిన్న చింతకుంట మండల పరిధిలోనీ దమగ్నాపూర్ గ్రామంలో పుష్పమ్మ విజయసింహారెడ్డి దంపతుల నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆదివారం దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే. జి. మధుసూధన్ రెడ్డి జిఎంఆర్ సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి కవితమ్మ మాట్లాడుతూ నిరుపేదలకు ఇండ్లు కట్టించాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆయంలోనని ఆమె తెలిపారు గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో దమగ్నాపూర్ గ్రామంలో ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణారెడ్డి వీరేశం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థికి ఘన సన్మానం

### - మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** పెబ్బేరు మండలం యాపర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎంపీ డాక్టర్ అల్లిపిర్ కుమారుడు మహమ్మద్ ఖాజా పాషా ఎంబిబిఎస్ లో గవర్నమెంట్ సీటు సంధించినందుకు మాజీ రాజ్య సభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి . సన్మానం చేశారు. రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ. భవిష్యత్ లో మేము మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే ఎంబిబిఎస్ ఐపోయిన వెంటనే పీజీ కూడా కంప్లీట్ చేయాలని ఆయన తెలిపారు.ఉన్నత చదువులు చదువుకొని పెబ్బేరు మండలానికి మరియు యాపర్ల గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మహమ్మద్ ఖాజా కు వివరించి తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వనం రాములు పట్టణ అధ్యక్షులు. దిలీప్ రెడ్డి మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి . సీనియర్ నాయకులు వడ్డె ఈశ్వర్ రాజశేఖర్ సాయి వీరస్వామి సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ ఆనంద్ మాధవ రెడ్డి నాగేష్ మన్యం వేణు బలరాం మన్యం అఖిల్ వేణు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ..



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని బ్రాహ్మణ వాడిలో కొలువైన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి 60వ బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 02 వ వరకు అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక, క్రీడా యువజన, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజూ సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర సేవలలో సహకరించిన ప్రతి ఒక్కరికీ మెమెంటో, శాలువాతో సత్కరించారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా విజయదశమి రోజున షమీ పూజ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మక్తల్ నియోజకవర్గం తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరి గోవర్ధన్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫయాజ్, ఆలయ ధర్మకర్త శ్యాం సుందర్ జోషి, వంశీ కృష్ణ జోషి, గోవిందరావు, సురేంద్ర చారి ,వాదిరాజ్, డివి చారి, విద్వాన్ రాఘవేంద్ర, కిష్టాచారి, హనుమేష్ చారి, గురుజాల్ విద్యాసాగర్, రఘు ప్రసన్న బట్, విజయ్ , వెంకటేష్, శ్రీకాంత్, అరవింద్ , పంచలింగాల హనుమేష్ చారి, ముడుమాల్ రాఘవేంద్రరావు, తిరుమలరావు, కౌశిక్ ,రాహుల్, అభయ్ పాల్గొన్నారు.

## నేడు స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డి సి సి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 6న ఉదయం 11:00 గంటలకు సి వి ఆర్ భవన్ లో నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ నారాయణపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంపురం సదా శివారెడ్డి తెలిపారు. ప్రతి గ్రామం నుండి మండల స్థాయిలో సర్పంచ్, ఎంపీటీసీ ,జడ్పీటీసీ, వార్డు మెంబర్ల ఆశావాహులు పాల్గొని పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న ఆరు గ్యారంటీలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మండల పరిధి లోని మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు,మాజీ జెడ్పీటీసీ లు మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వారి గత ఎన్నికల అనుభవాలను పంచుకోవలన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** మండల కేంద్రము లో సాకలి సిద్దు అకస్మాత్తుగా మరణించడం జరిగింది మృతుని సమాచారం ను దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో తక్షణమే స్పందించి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం ను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందజేశారు ఈ కార్యక్రమంలో దేవరకద్ర యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమూద్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు ఎస్ శేఖర్ ఖజామైనుద్దీన్ సంసోన్ అహ్మద్ చాకలి అశోక్ మేస్త్రి రవి అభిబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ లో సీటు వచ్చిన సి జోన రేచల్ ను సన్మానించిన ఎంబి సీయోను సంఘం



**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన సి సామెల్ రహేలమ్మ దంపతుల కుమార్తె జోన రేచల్ కష్టపడి చదివి హైదరాబాద్ లోని డాక్టర్ పట్న మహేందర్రెడ్డి మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించినందుకు ఆదివారము మండల కేంద్రంలోని ఎంబి సీయోను సంఘం ఆధ్వర్యంలో జోన రేచల్ ను సంఘా పాస్టర్ రెవ రెండ్ గిద్యోన్ చైర్మన్ జి మోష సెక్రటరీ జి యోన సంఘ నాయకులు జి పిలోగు ఎస్ ఆనంద్ సి సుదర్శన్ ఎస్ శేఖర్ జి ప్రతాప్ సొలోమోన్ పురుషోత్తం బతుకన్న శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా జోన రేచల్ పట్టుదలతో కష్టపడి చదివి డాక్టర్ గా ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

## ధ్వంసమైన రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి ఆర్అండ్బీ అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిం భాజపా సీనియర్ నాయకుడు బిజ్వార్ మహేష్ గౌడ్





**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలో ధ్వంసమైన రహదారులకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని భాజపా సీనియర్ నాయకుడు బిజ్వార్ మహేష్ గౌడ్ ఆదివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. పులిమామిడి నుంచి బిజ్వార్ మీదుగా అవుసలోనిపల్లి, పెద్దజట్రం వెళ్లే రహదారి, అలాగే మగ్ధంపూర్ నుంచి ఊట్కూర్ దారి సహా మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. ఈ రహదారులపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు భయపడుతున్న పరిస్థితి నెలకొంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్అండ్బీ అధికారులు తక్షణమే పర్యవేక్షణ చేపట్టి పూర్తిగా దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని మహేష్ గౌడ్ కోరారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం



**గద్వాల సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం సత్యసాయి విద్యా మందిరంలో కర్నూల్ నేత్ర వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా సత్య సాయి విద్యా మందిర్ కన్వీనర్ చిగుళ్లపల్లి సాయి ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో సుమారు 200 మంది పాల్గొనగా అవసరమైన వారికి కళ్లద్దాలు మందులు ఉచితంగా పంపిణీ చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కు కార్యకర్తలు సిద్ధం కావాలి



**రాజోలి సూర్య న్యూస్ :** స్థానిక ఎంపీటీసీ జెడ్పిటిసి ఎలక్షన్ల సన్నాహక సమావేశం ఆదివారంరాజోలి బిజెపి మండల అధ్యక్షులు శశి కుమార్ ఆధ్వర్యంలోకార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల కన్వీనర్ ఎస్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎంపిటిసి జడ్పిటిసి స్థానాలను బిజెపి కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేయడం జరిగినదిఎందుకంటే రాష్ట్రంలో గత పార్లమెంటు ఎలక్షన్లలో రాజోలి మండలం 650 మెజార్టీ ఓట్లు అదే విధంగా 33 బూతులలో మెజార్టీ సాధించినది బిజెపి పార్టీ మిగతా 33 బూతులలో రెండు పార్టీలు కలిసి కూడా బిజెపి పార్టీకి వచ్చిన ఓట్లకు సమానం కాదు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారు ప్రతి ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలకు బిజెపి పార్టీ నుండి ఎక్కువ మొత్తంలో పోటీదారులు ఉన్నారు ఒక్కొక్క స్థానానికి ముగ్గురు ఐదు మంది వరకు పోటీదారులు ఉండడం చాలా సంతోషం ఎందుకంటే ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలని ఒక్క పథకాన్ని కూడా నెరవేర్చలేదు కాంగ్రెస్ ను ఆ పార్టీ నాయకులను పార్టీ పథకాలను చూసి ఓటు వేసే వ్యక్తి లేదు గతంలో టిఆర్ఎస్ 10 సంవత్సరాలు పాలించి కుటుంబం అవినీతి తప్ప నువ్వు నేను అంటూ కుటుంబ సభ్యులు ఉద్యోగాలు తప్ప కోట్లు అర్జించడం తప్ప రాష్ట్రంలో ప్రజలకు చేసిన పథకాలు వాళ్ళు చేసిన సంక్షేమ పథకాలు ఎలాంటివి కూడా జనాలకు అందలేదు కాబట్టి రాబోయే స్థానిక ఎంపిటిసిలు జడ్పిటిసి స్థానాలను కచ్చితంగా బిజెపి పార్టీ గెలుస్తుందని ఈ కార్యక్రమాల ద్వారా మాట్లాడడం జరిగినది అదేవిధంగా ఈరోజు భారతదేశంలో 140 కోట్ల ప్రజానీకానికి కావలసిన జి ఎస్ టి పూర్తిగా తగ్గింపు చేసి దేశ ప్రజలకు దసరా కానుకగా ఇవ్వడం జరిగినది దీనివలన ప్రజలకు వస్తు సేవలపై పూర్తిగా పన్ను తగ్గించడం జరిగినది గ్రామాలలో వచ్చే ప్రతి సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వ పథకాలే కాబట్టి రాష్ట్ర ప్రభుత్వాలు పల్లె ప్రజలకు చేసింది ఏమీ లేదు కాబట్టి స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సమావేశంలో తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సంఘాల సంజీవ రెడ్డి గారు అలాగే రాజోలి మండలం స్థానిక సంస్థల కన్వీనర్ నరసింహులు గారు సీనియర్ నాయకులు ఈసీ ఆంజనేయులు మల్లేష్ కోశాధికారి రాజేష్ ఉపాధ్యక్షుడు కొంకతి రాము దస్తగిరి భీమన్న రామాంజనేయులు మహేష్ మధు మధు బాబు క్రాంతి వీరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇంకెన్నాళ్లు ఈ తాత్కాలిక మరమ్మత్తులు

**- ఐజ పట్టణంలోని పెద్ద వాగు వంతెనను క్రొత్తది నిర్మించకుండా మరమ్మత్తులతో సరిపెడుతున్న ఆర్ఎంపీ అధికారులు**

**- అయిజ పట్టణంలో గుంత పూడ్చిన ఆర్ అండ్ బీ రోడ్డు %ఉ% పోలీస్ శాఖ అధికారులు**



**ఐజ సూర్య న్యూస్ :** రహదారుల మరమ్మతులు సాధారణంగా ప్రజాపనుల శాఖ (ఆర్ అండ్ బి) పరిధిలోకి వస్తాయి. అయితే కర్నూల్%–%రాయచూర్ అంతర్రాష్ట్ర రహదారిపై అయిజ పట్టణ సమీపంలోని పెద్దవాగు వంతెనపై పెద్ద గుంత ఏర్పడి వాహనదారులకు ఇబ్బందిగా మారింది. ఇలా పలుమార్లు జరిగిన అధికారులు పట్టించుకోకపోగా పోలీసులే కొన్నిసార్లు సొంత ఖర్చులతో మరమతులు చేయించి కాలం నెట్టుకొస్తున్నారు. అయినా ఆర్ అండ్ బి అధికారుల తీరు మాత్రం మారడం లేదు , చిన్న వర్షం వచ్చినా అంతరాష్ట్ర రహదారి అయిన ఈ వంతెనపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది అయినా దీనిని పట్టించుకోని అధికారులు. మరమత్తులతో సరిపెడుతున్నారు. ఇలాగే శనివారం రోజున దీనిని గమనించిన స్థానికులు సోషల్ మీడియాలో వైరల్ చేయగా వెంటనే స్థానిక పోలీసులు, ఆర్ అండ్ బి రోడ్డు అధికారుల సహాయం తో ఆదివారం ముందుకొచ్చి గుంత పూడ్చే పనులు చేపట్టారు. స్థానిక ఎస్ఐ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పోలీసులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి, గుంత పూడ్చేందుకు కావలసిన మట్టి, సిమెంట్ వంటి పదార్థాలను సమకూర్చారు. తద్వారా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆ ప్రదేశంలో సూచిక బోర్డును కూడా ఏర్పాటు చేశారు.ఇప్పటికే ఇలాంటి గుంతలు తరచుగా ఏర్పడుతుండడంతో ప్రతీసారి పోలీసులు స్వయంగా వాటిని పూడ్చడం పరిపాటిగా మారింది. వాస్తవానికి ఈ మరమ్మతులు చేయాల్సిన బాధ్యత ఆర్ అండ్ బి అధికారులదైనా, ప్రజల భద్రత కోసం పోలీసులు మానవత్వంతో ముందుకు రావడం ప్రశంసనీయంగా మారింది. ప్రజల భద్రతకే ప్రాధాన్యం సేవలో ముందంజలో అయిజ పోలీసులు అని ప్రజలు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ఐజ సబ్ ఇన్స్పెక్టర్ ఉన్నారు.

# వనపర్తి అక్షయ ఫ్యామిలీ రెస్టారెంట్ కు పోటెత్తిన బిర్యానీ ప్రియులు..

**- ఘనంగా 7వ వార్షికోత్సవ వేడుకలు ...**

**- 220 ఫుల్ బిర్యానీ 100 రూపాయలకే...**

**- ఆఫర్ ప్రకటించిన హెూటల్ యాజమాన్యం**



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అక్షయ ఫ్యామిలీ రెస్టారెంట్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా 220 గల బిరియాని వంద రూపాయలకే ఆఫర్ ప్రకటించడంతో బిరియాని ప్రియులు పెద్ద ఎత్తున బారులు తీరారు. గత సంవత్సరం 1500 బిర్యానీలు




సేల్ అవ్వగా ఈసారి 2200ల బిర్యానీలు సేల్ అయ్యాయని యాజమాన్యం తెలిపారు. అనంతరం అక్షయ ఫ్యామిలీ రెస్టారెంట్ యాజమాని కొప్పుల వాసుదేవకు వనపర్తి సీనియర్ జర్నలిస్టు కొండన్న యాదవ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా వ్యాపారం దినా దినాభివృద్ధి చెందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డే రాములు, రాజా వర్ధన్ రెడ్డి, శ్రీకాంత్, బత్తుల మహేష్ యాదవ్, చందు, జర్నలిస్టు రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ ప్రజలను చైతన్యం చేయాలి

### - ఎన్ఎస్ఎస్ చైర్మన్ మరియు ప్రిన్సిపాల్ జి.వీరన్న.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** నిరక్షరాస్యత పారద్రోలి అక్షరాస్య తప్పించే విధంగా గ్రామ ప్రజలను చైతన్యం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎన్ఎస్ఎస్ చైర్మన్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ జి.వీరన్న కోరారు. గద్వాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 మరియు 2 వాలంటీర్లు గుంటుపల్లి మరియు కొత్తపల్లి గ్రామాల్లో స్వచ్ఛభారత్ లో భాగంగా గ్రామంలో ఉన్న రోడ్లు మరియు ప్రాథమికోన్నత పాఠశాల,గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత మన దేశానికి వెన్నెముక్క లాంటివారని, ఎన్ఎస్ఎస్ ద్వారా సేవ దృక్పథం అలవర్చుకుంటారని,గ్రామ పెద్దలను,అధ్యాపకులను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు బోరవెల్లి పవన్ కుమార్,వీరేశం మరియు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## 7 వందల కోట్ల పెండింగ్ బిల్లులు ఇంకెప్పుడు ఇస్తారు

### -ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు షేఖ్ ఫారుఖ్ హుస్సేన్



**పాలమూరు, సూర్య న్యూస్:** ఉద్యోగ, ఉపాధ్యాయలకు సంబంధించిన 7 వందల కోట్ల పెండింగ్ బిల్లులు ఇంకెప్పుడు విడుదల చేస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు శేఖ్ ఫారుఖ్ హుస్సేన్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఉద్యోగస్తుల పెండింగ్ బిల్లుల చెల్లింపుల డబ్బులను సెప్టెంబర్ నెల లో విడుదల చేస్తామని ఉద్యోగ జెఏసీతో చెప్పి అక్టోబర్ వచ్చినా ఇవ్వక పోవడం బాధాకరం అని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లుల వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం జేఏసీ కి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరారు. రెండు సంవత్సరాలుగా సరెండర్ లీవులు పెండింగ్లో ఉన్నాయని, జిపిఎఫ్ ఫైనల్ పేమెంట్స్ ఇంతవరకు చెల్లింపు జరగలేదని ప్రకటనలో పేర్కొన్నారు. ఒప్పందం మాత్రం కుదుర్చుకుని చెల్లింపులు చేయక పోవడం సమంజసం కాదని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆలస్యం చేయకుండా పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## 11 న ప్లేసెమెంట్ డ్రైవ్

**మహబూబ్ నగర్ పియూ సూర్య న్యూస్ :** పురుష అభ్యర్థులకు మాత్రమే ఈ నెల 11 న మెగా క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ ఉంటుందని నిర్వాహకులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 2025, 2024,2023, 2022, 2021 ఎం ఎస్సీ కెమిస్ట్రీ, ఎమ్ ఎస్సీ 5 సం రాల . ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, ఎం ఫార్మసీ,బి ఫార్మసీ,బి టెక్ మెకానిజం, ఎలక్ట్రిక్, కెమిస్ట్రీ, బి.ఎస్సీ కెమిస్ట్రీ, ఇంటర్, ఐ టీ ఐ . బి ఎస్సీ కెమిస్ట్రీ, ఇంటర్ ఉత్తీర్ణులు .క్యూ సి,క్యూ ఎ ,కెమిస్ట్, మెషిన్ ఆపరేటర్లు వివిధ స్థానాల్లో పనిచేయడానికి అక్టోబర్ 11 న ఉదయం 10:00 గంటల నుండి టీ జి కేమ్,బల్క్ డ్రగ్స్ తయారీదారుల సంఘం సహకారంతో నిర్వహించబడును.సెమినార్ హాల్, యూనివర్సిటీ పిజి కళాశాల, పాలమూరు విశ్వవిద్యాలయంలో ఈ నెల 8 న రిజిస్ట్రేషన్ ఈ లింక్ ద్వారా %https://forms.gle/ctBZNQ1ByU5B6xKB6% రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.మరిన్ని వివరాలకు డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్ 9849445877 చరవాణిలో సంప్రదించాలని తెలిపారు.

## వైభవంగా కనకదుర్గ అమ్మవారి శోభయాత్ర



**చారకొండ, సూర్య :** చారకొండ మండలంలోని శనివారం శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం, మస్న సత్తయ్య కాలనీ, జై భవాని యూత్ అసోసియేషన్ లలో వివిధ కాలనీలో గత 11 రోజులుగా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి ధరించిన చీరలను నిర్వహించారు. అనంతరం అమ్మవారి శోభయాత్ర మహిళలు బతుకమ్మ, డప్పు వాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేశమాని శంకర్ గౌడ్, రిటైర్మెంట్ ఆర్మీ ఆరెళ్ళ యాదయ్య గౌడ్, గుండె శివ గౌడ్, గణేష్ గౌడ్, దామెర సాయి, రాము యువతి యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నారు.

## వైభవంగా దసరా ముగింపు ఉత్సవాలు

### - ఉత్సవాలలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్ల చిన్నారెడ్డి



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** దసరా పండుగ ముగింపు ఉత్సవాలు ఆదివారం పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వైభవంగా ముగిశాయి. 26 మంది ఆర్యవైశ్య దంపతులతో ఆలయ అర్చకులు కిట్టు స్వామి బృందం పూర్ణాహుతి హోమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని వెండడి చీరతో విశేషంగా అలంకరించి మహా మంగళహారతి నీరాజనం ఇచ్చారు. తీర్థ, ప్రసాదాలను అందజేశారు. అనంతరం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి . స్థానిక రాజకీయ ప్రముఖులు



అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం డా. జిల్లెల్ల చిన్నారెడ్డి గారికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు శాలువతో పూలదండలతో ఘనంగా సన్మానం చేశారు నవరాత్రుల్లో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన చిన్నారులకు, మహిళలకు ఆర్యవైశ్య నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. సాయంత్రం వాసవిమాత ఉత్సవ విగ్రహంతో పట్టణంలోని పూరవీధుల గుండా శోభా యాత్ర చేశారు. మహిళలు, పురుషులు స్థానిక సుభాష్ చౌరస్తాలో కోలాటం, బతుకమ్మలు, పిల్లల నృత్యాలతో సందడి చేశారు. బాణా సంచా కాల్చి ఉత్సవాలకు ఊపు తెచ్చారు. అక్కడి నుంచి బీచుపల్లికి వెళ్లి కృష్ణా నది వద్ద అమ్మవారికి నదీ స్నానం చేయించారు. పెళ్లికాని యువతీ, యువకులకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం - జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి



**మాగనూర్ సూర్య న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మాగనూర్, కృష్ణ ఉమ్మడి మండల శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు నల్లె నర్సప్ప అధ్యక్షతన మండలంలోని వర్నూర్ గ్రామంలో మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి అన్ని వర్గాలను మోసం చేసి గ్రామాల అభివృద్ధి గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తు నేరుగా గ్రామ పంచాయతీ లకు నిధులు ఇచ్చి అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి ప్రజా సంక్షేమనికి కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ సర్కార్ ను స్థానికలో చిత్తుగా ఓడించాలని విమర్శించారు. బిజెపి నరేంద్ర మోదీ బాటలో స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందితే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామాల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ మండల అధ్యక్షులు జయానంద్ రెడ్డి, జిల్లా నాయకులు మల్లేష్, కనకరాజు, ప్రధాన కార్యదర్శి తిమ్మప్ప, మండల నాయకులు ఆంజప్ప గౌడ్, లోకపల్లి హన్మంతు, పెద్ద తిమ్మప్పోళ్ల వెంకటప్ప, నాగప్ప,ప్రతాప్ రెడ్డి, ఉషానోళ్ల వెంకటప్ప,కేశవరెడ్డి, దాసరి శ్రీను,క్రిష్ణ, నర్సింహా, కొల్పూర్ మహేష్, సోమప్ప గౌడ్, శ్రీపాద్, అంజిరెడ్డి, కమలకాంత్,బూత్ అధ్యక్షులు బంగి అశోక్, గుడి గుడి భీమప్ప, పి నర్సిమా, దుబాయ్ శీను, శరత్ కుమార్, జి బుగ్గప్ప, తాయప్ప, వాకిటి చంద్రశేఖర్,సురేష్ బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట స్వామి ఆశయాలు కొనసాగించాలి

### - తెలంగాణ మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూమర్ల నిరంజన్

**పాలమూరు సూర్య న్యూస్:** బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయులు కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూమర్ల నిరంజన్ అన్నారు. తెలంగాణ మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో స్వర్గీయ గడ్డం వెంకటస్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులతో కలిసి గడ్డం వెంకటస్వామి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్యులు వెంకట్ స్వామి బలహీన వర్గాల అభి వృద్ధికి పాటు పడ్డ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆధ్వర్యంలో 75 వేల మంది నిరుపేదలకు పక్కా ఇళ్లను నిర్మించారని తెలిపారు. ఏకకాలంలో 100 సంఘాలకు పైగా అధ్యక్షుడిగా పనిచేసిన తత్వ వేత్త అన్నారు. కార్మిక శాఖ మంత్రిగా వివిధ రంగాల కార్మికులకు పెన్షన్ ప్రవేశపెట్టారని



వివరించారు. జిల్లా అధ్యక్షుడు బండి రమా కాంత్ మాట్లాడుతూ మహనీయుల జయంతులు జిల్లా కేంద్రంలో జరపడం మాల జాతికి ఎంతో స్ఫూర్తిని ఇస్తుందన్నారు. స్వర్గీయ వెంకట స్వామి అంబేద్కర్ ఆశయాలను భుజాన వేసుకొని దళిత జాతికి ఎన్నో సేవాలాందించారని, అయన చూపిన బాటలో నడవాలన్నారు. జాతి కోసం మాల ఉద్యోగులు కలిసి కట్టుగా పనిచేయాలని తెలిపారు.కార్యక్రమంలో మాల ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కోశాధికారి ఆంజనేయులు, లీగల్ అడ్వైజర్ కృష్ణ , కార్యవర్గ సభ్యులు మనోహర్, మహేష్ పాల్గొన్నారు.

## పేటలో దుర్గాష్టమి వేడుకలు విజయవంతం

### ఉత్సవ కమిటీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో దేవీ నవరాత్రి వేడుకలు ఈ సారి అత్యంత ఘనంగా జరిగాయని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు భీంచందర్ గౌడ్,కార్యదర్శి మిర్చి వెంకట య్య తెలిపారు.అమ్మవారిని నవరాత్రులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి నిమ జ్జనం చేశారని తెలిపారు నవరాత్రి వేడుకలలో భక్తులు ప్రతి రోజు అమ్మవారిని దర్శించుకుని తరించారని తెలిపారు.నవరాత్రులు సజావుగా సాగేలా సహకరిం చిన భక్తులకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా,చౌడాపూర్ మండలం,మెట్టుగడ్డ తాండకు చెందిన హర్యానాయక్(36)అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా చాకలిపల్లి గ్రామంలోని వాగు నుండి అక్రమంగా ఫిల్టర్ ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న డాక్టర్ అనురాధ.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో దుర్గామాత అమ్మవారి ని సి బి ఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అచ్చంపేట పట్టణంలోని దేవి శరణ్య నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా చివరి రోజు అయిన శనివారం రాత్రి నిమజ్జన కార్యక్రమంలో దుర్గామాత (అమ్మవార్ల) విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం డాక్టర్ అనురాధ బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు, ప్రజలు, పాల్గొన్నారు.

## చేగువేరా ఫుడ్ కోర్ట్ మరియు ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ, అలంపూర్ ఎమ్మెల్యే



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండలం బీచుపల్లిలో తిమ్మాపురం నారాయణ నాయుడు ఆహ్వానం మేరకు పరమేశ్వర లాడ్జి, చేగువేరా ఫుడ్ కోర్ట్ మరియు ఫంక్షన్ హాల్ ను ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మరియు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గద్వాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు విచ్చేసారు.

## అంధకారంలో వేముల గ్రామం-స్పందించని అధికారులు



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండలం వేముల గ్రామంలో కరెంట్ కష్టలు దాదాపుగా 3 నెలల నుండి ఓవర్ లోడ్ తో ట్రిప్ అవుతూ ట్రాన్స్ఫారం ఫ్యూస్ నిలపడటం లేదు. అధికారులకు ఎన్ని సార్లు చేపిన ఫ్యూస్ లు వేసిపోతున్నా మళ్ళీ కాలిపోవడం జరుగుతుంది. ఏ ఈ, డి ఈ, ఎస్ ఈ స్పందించి వేముల గ్రామనికి హెవి కేపాసిట్ ట్రాన్స్ ఫారం తెప్పించి గ్రామం లొ కరెంట్ కష్టలు లేకుండా చూడాలి అని వేముల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

## వచ్చే ఎన్నికల్లో బిజెపి అన్ని స్థానాల్లో గెలవాలి: బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జే గోవర్ధన్ గౌడ్



**ధన్వాడ సూర్య న్యూస్ :** హనుమానపల్లి గ్రామ బీజేపీ కార్యకర్తల సమావేశ ము లో భాగంగా స్థానిక సంస్థ ల ఎన్నికల ఎంపీటీసీ సర్పంచ్ అభ్యర్థి ఎన్నిక కోసం కార్యకర్తలతో కలిసి గెలుపు కోసం కృషి చేయాలని బీజేపీ కిషాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జే గోవర్ధన్ గౌడ్ కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మండల బీజేపీ అధ్యక్షుడు శివరాజు ఎస్టీ మోర్చా జిల్లా నాయకుడు పాండు నాయక్ సురేశ్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం



**నవాబు పేట్ సూర్య న్యూస్:** నేడు (సోమవారం)మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశం మహబూబ్ నగర్,తిరుమల హిల్స్ లోని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి క్యాంప్ కార్యాలయంలో మధ్యాహ్నం 3గంటలకు నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాడేమోని నర్సింలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ సమావేశం నిర్వహించబడుతుందని,మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

## బాధ్యతలు విస్మరించిన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ:జి టీ శ్యామ్



**వనపర్తి టౌన్ సూర్య :** వనపర్తి జిల్లాలో ఇటీవల ఏర్పాటు చేయబడిన ఎస్సీ, ఎస్టీ జిల్లా మానిటరింగ్ మరియు విజిలెన్స్ కమిటీ ఏర్పడి మూడు నెలలు దాటుతున్నా, ఇప్పటి వరకు జిల్లా పరిధిలో నమోదైన %Scheduled Castes and Scheduled Tribes (Prevention of Atrocities) Act, 1989 %ప్రకారం కేసులకు సంబంధించిన బాధితులకు ప్రభుత్వం చట్టపరంగా ఇవ్వవలసిన నష్టపరిహారం (%compensation%) విడుదలలో తీవ్ర ఆలస్యం జరుగుతున్న దానిపై జిల్లా మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు స్పందించకపోవడం విచారకరం అని అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ రాష్ట్ర కార్యదర్శి జి టి శ్యామ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు ఇవ్వవలసిన నష్టపరిహారాలు పెండింగ్‌లో ఉన్న దానిపై జిల్లా మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ తక్షణ చర్యలు తీసుకోవాలి. తాజా సమాచారం ప్రకారం, జిల్లా పరిధిలో దాదాపు ?1 కోటి రూపాయల మేరకు నష్టపరిహారం మొత్తాలు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి. ఈ పరిస్థితి బాధిత కుటుంబాలకు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను కలిగిస్తోంది. జిల్లా మానిటరింగ్ కమిటీ బాధ్యత బాధితులకు పునరావాసం, నష్టపరిహారం చెల్లింపు, కేసుల పర్యవేక్షణ వంటి అంశాలపై నిరంతరం పర్యవేక్షణ చేయకపోవడం అయినప్పటికీ, ఇప్పటి వరకు ఎటువంటి సమర్థవంతమైన చర్యలు తీసుకోకపోవడం, బాధితుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం అత్యంత విచారకరమైన విషయం. అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ (%International Human Rights Organization - IHRO%) తరపున రాష్ట్ర కార్యదర్శిగా చేయు విజ్ఞప్తి వనపర్తి జిల్లా మానిటరింగ్ కమిటీ ఈ అంశంపై తక్షణ సమీక్ష జరిపి, బాధితులకు చట్టం ప్రకారం ఇవ్వవలసిన నష్టపరిహారాలను వెంటనే విడుదల చేయించే విషయంలో బాధ్యత తీసుకోవాలని, డిమాండ్ చేస్తున్నాను. అదేవిధంగా బాధితులకు అందని నష్టపరిహారాలపై పూర్తి స్థాయి వివరణాత్మక నివేదిక (%status report%) జిల్లా స్థాయిలో విడుదల చేయాలని,బాధితుల పునరావాసం, వైద్య సహాయం, న్యాయ సహాయం వంటి అంశాల్లో తక్షణ శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

**- ఏరా.. ఎలా ఉన్నావ్.. ఏమ్మా ఏం చేస్తున్నావ్.. అంటూ..**




**మల్దకల్ సూర్య న్యూస్ :** నీవు సూపర్రా బాబు.. అప్పటికీ, ఇప్పటికీ నీలో మార్పేం లేదు. నీవూ ఏమాత్రం మారలేదురా.. అంటూ మల్దకల్ మండలం మల్దకల్ కేంద్రంలో పూర్వ విద్యార్థిని,విద్యార్థులు ఆదివారం రోజున ఏర్పాటు చేసుకున్న సమ్మేళనంలో చెప్పుకున్న కబుర్లివి పదో తరగతి వరకు ఒకేచోట చదువుకున్నారు. 24 ఏళ్ల తర్వాత మళ్లీ మల్దకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ చదువులమ్మ ఒడిలో వారంతా ఆదివారం కలుసుకున్నారు. ఆత్మీయ పలకరింపులు, అలింగనాల నడుమ మధుర స్మృతులను నెమరేసుకున్నారు. తరగతి గదుల్లో కూర్చుని జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఒక చోట చేరి కుశల ప్రశ్నలు వేసుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చిన్నపిల్లల్లా కేరింతలతో సందడి చేశారు. ఈ అపూర్వ ఘట్టానికి జెడ్పీ ఉన్నత పాఠశాల వేదికైంది. పూర్వ విద్యార్థిని,విద్యార్థులంతా చేరుకోవడంతో సందడిగా మారింది. 24 ఏళ్ల తర్వాత వీరంతా 2001బ02 బ్యాచ్లో ఇక్కడ పదో తరగతి వరకు చదివారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి సురేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాలు తక్షణమే ప్రారంభించాలి

**- సీసీఐ అధికారులతో ప్రభుత్వం చర్చించాలి ౹ సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా విజ్ఞప్తి**



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలంటూ సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ప్రకటనలో మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా ఈ ఏడాది పత్తి దిగుబడి తీవ్రంగా తగ్గిపోయిందని తెలిపారు. గత సంవత్సరం ఎకరాకు సగటుగా 10 క్వింటాళ్లు పత్తి దిగుబడి రాగా, ఈసారి 4 క్వింటాళ్లు కూడా రాకపోవచ్చని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి విత్తనాలు, ఎరువులు, పిచికారీ మందులు, కలుపు పనులు, కోతకు మొత్తం ఖర్చు ఎకరాకు సుమారు రూ.30 వేల వరకు అయినప్పటికీ ప్రైవేట్ దళారులు క్వింటాలుకు కేవలం రూ.5,000 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. దీంతో రైతులు కూలీల ఖర్చులు కూడా భరించలేని స్థితిలో ఉన్నారని నర్సింహా చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని సీసీఐ అధికారులతో చర్చించి పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని విజ్ఞపాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రైతులు ఉప్పు ఆంజనేయులు, బడేసాబ్, గుడిసె రామాంజనేయులు, మ్యాకలి ఆంజనేయులు తదితరులు

## బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు..

**- పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి : బాసు హనుమంతు నాయుడు**



**కె.టీ.దొడ్డి సూర్య న్యూస్:** కొండాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ రెడ్డి,చిన్న నర్సింరెడ్డి,రఘునాథ్ రెడ్డి,మహానంద రెడ్డి,డోలు వీరన్న,నాగిరెడ్డి,లక్ష్మీకాంతరెడ్డి,వీరారెడ్డి,పెద్ద రంగన్న రెడ్డి,తిమ్మారెడ్డి, ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు...వారికి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జి.రాఘువేంద్ర రెడ్డి,వెంకటేష్ నాయుడు, చక్రిధర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి,శ్రీరాములు, భరత్ సింహారెడ్డి, గోవిందు, ప్రహ్లాద్, వెంకటేష్, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపిన పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** నల్గొండ జిల్లా దేవరకొండ కి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పద్మశాలి ముద్దుబిడ్డ చిలువేరు కాశీనాథ్ కి శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ సభ్యులలో అవకాశం ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా పద్మశాలి యువజనసంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్ట పరిస్తితులలో కూడా తెలుగుదేశం పార్టీని వీడని పద్మశాలి ముద్దుబిడ్డ దేశ వ్యాప్తంగా పద్మశాలి నిత్యాన్నసత్రాల మార్గదర్శకులు చిలువేరు కాశినాథ్ కి ఈ పదవి రావడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట కిషోర్, పులిజాల రమేష్, దాసు శ్రీనివాసులు, పులిజాల యాదగిరి, మ్యాకల సత్యనారాయణ, గుర్రం మల్లికార్జున్ గంజి రమేష్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మానస బీఈడీ కళాశాల విద్యార్థుల వీడ్కోలు వేడుకలు



**కొత్తకోట రూరల్ సూర్య న్యూస్ :** కొత్తకోట మండలం అమడబాకుల సమీపంలో గల మానస బీఈడీ కళాశాల 2023-25 విద్యార్థులు బీఈడీ పూర్తిచేసుకుని వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. కళాశాలతో మరియు అధ్యాపకులతో తమకు ఉన్న జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులను వీడ్కోలు పలుకుతూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తమకు పాఠాలు నేర్పిన అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ముఖ్యంగా గత రెండేళ్లుగా ఇందిర మేడంతో ఉన్న తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకొని వీడ్కోలు సందర్భంగా విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. వీడ్కోలు కార్యక్రమంలో సంప్రదాయ వస్త్రాలు ధరించి విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ఛైర్మెన్ సాక బాలనారాయణ యాజమాన్యం సాక నరసింహులు , ప్రిన్స్ పాల్ మురళీ యాదవ్, అధ్యాపకులు దీపక్, రామ చంద్రయ్య, ప్రసాద్, అంజూమ్ మరియు భీమ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది చెక్కు అందజేత

**- లబ్ధిదారుడికి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి.**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** పేద ప్రజలకు సీఎం సహాయనిది ఓ వరమని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలం ఇందువాసి గ్రామానికి చెందిన మేకల మౌనికకు వైద్య చికిత్సల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిది కింద మంజూరైన రెండులక్షల యాభై వేల రూపాయల ఎల్వోసిని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కర్రోల్ల స్వప్న భాస్కర్ ఆర్థిక సహాయం



**గోపాలపేట, సూర్య న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో ని హనుమాన్లగడ్డ కాలనీకి చెందిన పూసల యశ్వంత్ కుమార్ మృతి చెందడంతో ఆ కుటుంబానికి కర్రోల్ల స్వప్న భాస్కర్ మానవతా దృకృథంతో ఆర్థిక సహాయం కింద 5 వేలు రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో పూసల ప్రేమ్ కుమార్ లక్ష్మీనారాయణ లక్ష్మణ్ రమేష్ తదితరులున్నారు.

## స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ కు సిపిఎం పార్టీగా పోటీకి సిద్ధం.

**- సిపిఎం పార్టీ ప్రజా పోరాటాలు ఆకర్షితులై పార్టీలో చేరిన నాయకులు.**



**అచ్చంపేట సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులకు సిపిఎం పార్టీ పోటీ సిద్ధంగా ఉందని పార్టీ నిర్వహిస్తున్న ఉద్యమాలను చూసి ఆకర్షితులై అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల గ్రామంలో ఆదివారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు సిపిఎం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ దేశీయ నాయక్ మాట్లాడుతూ బల్మూరు గ్రామంలో జరిగే స్థానిక ఎన్నికల్లో సిపిఎం పార్టీగా ఎంపీటీసీ సర్పంచ్ పోటీ చేస్తామని, బల్మూరు, అనంతవరం, కొండనాగుల, గ్రామాల్లో ఎంపీటీసీ, సర్పంచులుగా, పోటీ చేస్తూ జడ్పిటిసి, మండలంలో పోటీ చేస్తామని అన్నారు. బల్మూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ సభ్యులతో సమావేశము కామ్రేడ్ ఎండి లాల్ మహ్మద్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో సిపిఎం పార్టీగా పార్టీ ఉన్న ప్రతి గ్రామంలో పోటీ చేస్తామని వారు అన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న వాళ్లు ఎర్రజెండా పార్టీల తప్ప మరొకటిది కాదని ఇళ్ల స్థలాలు లేకుండా భూమి లేకుండా ఇల్లు లేకున్నా వారి పక్షాన పేదల పక్షాన నిలబడి నిరంతరం ప్రజా పోరాటాలు చేస్తున్న పార్టీకి ప్రజలు ఆదరించి స్థానిక ఎన్నికల్లో నిలబడ్డ వ్యక్తులను గెలిపించాలన్నారు. సిపిఎం పార్టీ ప్రజా పోరాటాలకు ఆకర్షితులై బల్మూర్ గ్రామంలో శాఖ సమావేశం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుండి సీనియర్ నాయకులు బాసుమియా, బాలస్వామి, సిపిఎంపార్టీలో చేరారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశా నాయక్ సిపిఎం పార్టీ కండువగప్పి బాలస్వామి గౌరీ, రాజు, బాలయ్య,మల్లేష్, లను ఆహ్వానించారు. పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి శంకర్ నాయక్,పార్టీ గ్రామ కార్యదర్శి బాబర్, నాయకులు ఆంజనేయులు, కృష్ణయ్య, భారిమం, బాలయ్య, ఆసిఫ్, మైముద్, రజియా బేగం, గౌరీ, బాబి, లక్ష్మమ్మ ఉన్నారు.

## కృష్ణ నీటి వాటా కై బ్యారేజ్ నిర్మించాలి.

### - ఎమ్మెల్సీ కోదండరాంకి మెమొరాండం.



**చిన్నంబావి సూర్య న్యూస్ :** రాష్ట్రంలో కృష్ణా నది నీటి వాట వినియోగానికై జోగులాంబ బ్యారేజ్ నిర్మించాలని బ్యారేజ్ సాధన సమితి నాయకులు పెరుమాళ్ళ శ్రీనివాస్,తుమ్మల రవికుమార్, పెరుమాళ్ళ తిరుపతి, అయ్య స్వామి లు కోరారు.ఆదివారం హైదరాబాదులో ఎమ్మెల్సీ కోదండరామ్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ... కృష్ణ నీటి వాటా కోసం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు ను అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృష్ణ బోర్డుపై ఒత్తిడి తేవాలని కోదండరామ్ ను కోరారు. కాళేశ్వరం మాదిరిగా కృష్ణా నదిపై బ్యారేజీ లు నిర్మాణం చేపట్టి తెలంగాణ వాటాగా రావాల్సిన 763 టీఎంసీల వినియోగానికి నూతన బ్యారేజీలలో భాగంగా వెల్టూర్ గుందిమల్ల దగ్గర జోగులాంబ బ్యారేజ్ కం రోడ్ బ్రిడ్జి నిర్మించి వాటా మరియు వరద జలాలు 150 టిఎంసీల నీటిని వాడుకోవచ్చని, అలాగే రోడ్డు రవాణా వ్యవస్థతో అలంపూర్, కొల్లాపూర్ నియోజకవర్గాల అభివృద్ధి జరుగుతుందని ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలియజేశారూ..ఇట్టి అంశంపై ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ గత మూడేళ్ల క్రితం అట్టి ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందని, జోగులాంబ బ్యారేజ్ ప్రాజెక్టు విషయంలో సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి వనపర్తి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాషా, ఊట్కూరు మాజీ సర్పంచ్ మధ్యల అయ్యస్వామి, బోరెల్లి శ్రీనివాస్, పెరుమాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పోరాడుదాం

**- ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకై నిలుద్దాం.**
**- స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి.**
**- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్..**
**- కె.టి.దొడ్డి మండలం ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం.**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం దిశగా నిరంతరం పోరాటం చేయాలని అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరఫున అభ్యర్థులు పోటీచేసి విజయం సాధించాలని జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ అన్నారు. ఆదివారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో కె.టి.దొడ్డి మండల ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నడిగడ్డ ప్రాంతంలో అట్టడుగు వర్గాల పేద ప్రజల తరఫున నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేస్తూ ప్రశ్నించే గొంతుకగా పేదల పక్షాన నిలవాలని కోరారు. అనేక సమస్యలపై ఉద్యమాలు చేస్తూనే బహుజనులను చైతన్యపరిచి రాజాధికారం దిశగా ముందుకు వెళ్లడానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి అనేక సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని సమితి నాయకులకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి అండగా నిలవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలుపుకోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు మండల నాయకులు సుభాష్, వన్నప్ప, రేనప్ప, స్వామి, బట్టు రంగస్వామి,ఏసన్న, సామియేల్,ఎల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**- వైభవంగా దుర్గామాతల శోభయాత్ర**

**వంగూరు సూర్య న్యూస్ :** మండలములో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు శనివారం తో ముగిశాయి. మండలంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వంగూరు పోల్కంపల్లి రంగాపూర్ గాజర డిండి చింతపల్లి కోనేటి పూర్ వెనమలపల్లి తుమ్మలపల్లి గ్రామాలలో ప్రతిష్ఠించిన దుర్గామాతల ఉత్సవాలను నిర్వాహకులు గత 11 రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలోని శ్రీ గెల్వలాంబ మాత ఆలయ ప్రాంగణంలో తెలుగు గేరి పోస్ట్ ఆఫీస్ కాలనీలలో సుందరంగా ఏర్పాటుచేసిన మంట పాలలో దుర్గామాతను ప్రతిష్ఠించారు. ప్రతినిత్యం దుర్గామాతకు భక్తులు వివిధ రూపాలలో తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి పసుపు కుంకుమ చీర గాజులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాలతో పాటు ప్రతినిత్యం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ప్రత్యేకించి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారంతో దేవి శరన్నవరాత్రులు ముగియడంతో అమ్మవారి చీరలు గాజులు లడ్డూలను నిర్వాహకులు వేలం పాటను నిర్వహించారు. వేలం పాటలోభక్తులు ఆసక్తిగా అధిక సంఖ్యలోపాల్గొన్నారు. అనంతరం వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో అమ్మవారి శోభ యాత్రను కన్నుల పండుగగా నిర్వహించారు. శోభయాత్రలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ దాండియా ఆటలతో యువకులు డీజే ఆటపాటలతో బాణాసంచా కాలుస్తూ ఘనంగా ఊరేగింపు నిర్వహించిన అనంతరం నిమజ్జనం కార్యక్రమాన్ని చేశారు.





## ప్రజాసైన్స్ ఉద్యమ సంస్థ జన విజ్ఞాన వేదిక - రాష్ట్ర అధ్యక్షులు చెలిమెల రాజేశ్వర్





**పాలమూరు సూర్య న్యూస్:** ప్రజలకు నష్టం కలిగించే సైన్సు వ్యతిరేక విధానాలను అడ్డుకుంటూ, శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించే కార్యక్రమాలు చేపడుతూ ప్రజాసైన్సు ఉద్యమ సంస్థగా జన విజ్ఞాన వేదిక పనిచేస్తుందని ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు చెలిమెల రాజేశ్వర్ అన్నారు. నగరం లోని రెయిన్బో హై స్కూల్ లో ఆదివారం జరిగిన జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ప్లీనం సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. శాస్త్రీయ విజ్ఞానం పట్ల ప్రజల్ని చైతన్యం చేయాల్సిన పాలకులు నూతన విద్యా విధానం పేరుతో జీవ పరిణామ సిద్ధాంతం తొలగించడం దుర్మార్గమన్నారు. సూర్యగ్రహణం,చంద్రగ్రహణం సందర్భంగా తప్పుడు ప్రచారం చేసి ప్రజల్ని భయాందోళనకు గురి చేయడం తగదన్నారు. మూఢ నమ్మకాలను, అంధ విశ్వాసాలను శాస్త్రవేత్తలు, మేధావులు, సైన్స్ అభిమానులు విశ్వసించ బోరని పాలకులు గుర్తించాలన్నారు. సామాజిక బాధ్యతగా శాస్త్రీయ పరమైన అంశాలే కాకుండా మూఢ నమ్మకాల నిర్మూలనకు కృషి చేస్తున్నామన్నారు. పర్యావరణం పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం, బాలల దినోత్సవం, శీతల పానీయాల వల్ల కలిగే నష్టాలు, మంత్రగాలు జ్యోతిష్కుల మోసాలను ప్రజలకు విప్పి చెబుతూ ప్రజా ఆదరణ కలిగిన సంస్థగా గుర్తింపు పొందుతుందన్నారు. పాఠశాల స్థాయిలో చెకుముకి సైన్సు టాలెంట్ టెస్టులు నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తుందన్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. పలు శాస్త్రీయ అంశాలను, సూడో సైన్స్ అంశాలను వివరించి విద్యార్థినీలతో ప్రదర్శింపజేసి అభినందించారు. ప్రముఖ సీనియర్ న్యాయవాది బెక్కం జనార్ధన్ మాట్లాడుతూ ప్రజల జీవితాలను ప్రభావితం చేసే మూఢనమ్మకాలు, అశాస్త్రీయ విధానాల పట్ల జన విజ్ఞాన వేదిక కృషిని అభినందించారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేష్ మాట్లాడుతూ మూఢత్వాలను పారదోలే జన విజ్ఞాన వేదిక కార్యక్రమాలు మరింతగా విస్తరింప చేయాలని సూచించారు. అనంతరం మూఢనమ్మకాల నిర్మూల చట్టం తీసుకురావాలని, జీవ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించొద్దని, సాంప్రదాయం పేరుతో ప్రజలకు నష్టం కలిగించే విధానాలను అడ్డుకోవాలని తీర్మానించారు. సమావేశంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రహ్లాదరెడ్డి, వెంకట స్వామి, నాయకులు వేణుగోపాల్ వర్మ ప్రమోద్ కుమార్ ,సతీష్ కుమార్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనాథ్ భరత్, జేవీవీ సభ్యులు, సైన్స్ అభిమానులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ ప్రవేశాలకు గడువు పెంపు

**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి బి.ఎ ,బి.కమ్ ,బి.ఎస్సీ , కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభమయ్యాయని ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.మహబూబ్‌నగర్ పట్టణంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ స్టడీ సెంటర్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తారు.మహబూబ్‌నగర్ జిల్లాలోని అర్హులైన పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.ఆన్‌లైన్‌లో %www.braou-ac.in% ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ద్వితీయ ,తృతీయ విద్యార్థులకు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రిన్సిపల్ విద్యార్థులకు తెలియజేశారు. అక్టోబర్ 10 లోగా అడ్మిషన్లకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.అడ్మిషన్ ప్రక్రియలో ఏవైనా సందేహాల ఉంటే స్థానిక కళాశాల సమన్వయకర్త ఇన్‌చార్జి డా కిషోర్ కుమార్ ఫోన్ నంబర్ 7382929757 కు సంప్రదించవచ్చు.

## శ్రీ కురుమూర్తి స్వామి ని దర్శించుకున్న డిఎంహెచ్ఓ పద్మజ



**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానము లో ఆదివారం మహబూబ్నగర్ జిల్లా డిఎంహెచ్ ఓ పద్మజ శ్రీ కురుమూర్తి స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు వారికి అందజేశారు మాట్లాడుతూ శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకోవడం ఎంతో సంతోషానిచ్చిందన్నారు స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వెంకటయ్య అర్చకులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ రూటువేటర్ లో పడి యువకుడు మృతి



**గోపాలపేట, సూర్య :** మండల పరిధిలోని ఏదుట్ల గ్రామ శివారులోని వ్యవసాయ పొలం దగ్గర ట్రాక్టర్ రూటువేటర్లో ప్రమాదవశాత్తు పడి కురువ రాజు (26) మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు వివరాలు ఎలా ఉన్నాయి గ్రామానికి చెందిన రాజు పరశురాముడు శాయి ముగ్గురు కలిసి వ్యవసాయ పొలం లీజుకు తీసుకొని చేస్తున్నారు అయితే ఆదివారం పరశురాముడు ట్రాక్టర్ రూటర్ వేటర్ తో పొలము దున్నుచుండగా రూటువేటర్ ఆగిపోవడంతో దానిని రిపేర్ చేసేందుకు కురువరాజు రూటర్ వెటర్ దగ్గరగా ఉండి పనిచేస్తుండగా అది తెలవని పరశురాముడు ట్రాక్టర్ స్టార్ట్ చేయడంతో ప్రమాదవశాత్తు రాజు రూటర్ వెటర్ లో పడి అక్కడికక్కడే మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు రాజుకు వివాహం జరిగి 8 నెలలు కావస్తుందని తెలిపారు ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ నరేష్ కుమార్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత కేసు నమోదు - ఎస్సై రాజు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని బాపన్ పల్లి గ్రామ సమీపంలో శనివారం అర్థ రాత్రి పోలిసులు పేరపళ్ళ కు చెందినటువంటి గొల్ల అనంతయ్య, బైకన్ వెంకటప్ప లు ప్రభుత్వ అనుమతులు లేకుండా పేరపళ్ళ గ్రామం నుండి బాపన్ పల్లి గ్రామానికి అక్రమంగా ఇసుక తరలిస్తుండడంతో %టూ06 ఖణ% 6311 ( అనంతయ్య ట్రాక్టర్), %టూ31 ఎ% 5966 ( బైకెను వెంకటప్ప ట్రాక్టర్) చెందినటువంటి రెండు ట్రాక్టర్లను పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు.

## రెవిన్యూ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి - అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**నవాబుపేట్ సూర్య న్యూస్:** రెవెన్యూ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవిన్యూ) మధుసూదన్ నాయక్ పేర్కొన్నారు.ఆదివారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూభారతి రెవెన్యూ సదస్సులలో రైతుల నుంచి వచ్చినటువంటి భూసంబంధిత దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని మండల రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీలో ఆర్ఐ రామాంజనేయులు,గాయత్రికార్యాలయ సిబ్బంది జ్యోతి తదితరులు ఉన్నారు.

## రెడ్ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి







**కొత్తకోట రూరల్ సూర్య:** కొత్తకోట మండలం కానయపల్లి గ్రామం వద్ద కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెసిబి రాములు ఆర్కే ఆర్ ఎం సి రెడీమిక్స్ కాంక్రీట్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో పాల్గొని శ ు భ ా కా ం క్ష ల ు తెలియజేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అనంతరం ఎంబిబిఎస్ సీట్లు సాధించిన కొత్తకోట మున్సిపాలిటీ మరియు కానయపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులను సన్మానించి, అభినందనలు తెలియజేసి, తదనంతరం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని 12 వార్డులో కొండన్న కుమార్తె పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి దంపతులు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రశాంత్, మండల అధ్యక్షులు బీచ్ పల్లియాదవ్, శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి పి జె బాబు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా దేవరకద్ర నియోజకవర్గం.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరాలి

**బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన శెట్టిఆత్మకూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు**

**కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు**



**గద్వాల సూర్య న్యూస్ :** ఆదివారం గద్వాల మండలం శెట్టిఆత్మకూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరవెయ్యాలని సూచించారు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అని అన్నారు. పార్టీకి కార్యకర్తలే ముఖ్యమని పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని కార్యకర్తకు ఏ ఆపద వచ్చిన తను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ వారి వైఫల్యాలను ఎండగట్టాలన్నారు కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా %ూ% మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుండగులను కఠినంగా శిక్షించాలి. - ప్రజా సంఘాల నాయకుల డిమాండ్.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ప్రేమ వివాహం చేసుకుంటానని నమ్మబలికి దళిత మహిళ ప్రియాంక చావుకు కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గద్వాల జిల్లా కేంద్రంలోని స్థానిక కృష్ణవేణి చౌక్ లో కొవ్వతులతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రేమ పేరుతో యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి, చివరకు దళిత యువతి చావుకు కారణమైన కానిస్టేబుల్ రాఘవేంద్ర గౌడ్ తో పాటు మరి కొందరు దుండగులపై ఎస్సీ,ఎస్టీ,అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మృతి చెందిన దళిత యువతి ప్రియాంకకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు, కుల సంఘాలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు,కార్మిక సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిత్ర ఫౌండేషన్ అధ్యక్షుడిగా కుకుడాల శ్రీకాంత్ నేత.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మిత్ర ఫౌండేషన్ నూతన అధ్యక్షుడిగా కల్వకుర్తి పట్టణానికి చెందిన కాకుడాల శ్రీకాంత్ నేత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మిత్ర ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ చౌరస్తాలో జెండా ఆవిష్కరించారు. గత మూడు సంవత్సరాలుగా మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాలు, సోషల్ ఆక్టివిటీస్, పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు మిత్ర ఫౌండేషన్ ఫౌండర్ కొడుముల చంద్రకాంత్ రెడ్డి తెలిపారు, ఉపాధ్యక్షులుగా రావుఫ్, కార్యదర్శిగా రమేష్, కోశాధికారిగా రాఘవేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కార్తీక్, దేవర్ల మహేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా తరుణ్, శ్రీకాంత్ గౌడ్, సలీం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం, ఆర్థిక సాయం, పర్యావరణ పరిరక్షణ లాంటి కార్యక్రమాలు త్వరలో చేపడతామని శ్రీకాంత్ నేత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

## ముగిసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు. వైభవంగా అమ్మవారి శోభయాత్ర.





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో దేవాలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గందె రవి ఆధ్వర్యంలో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం రాత్రి మూశాయి. గత 11 రోజులుగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. చివరి రోజు అమ్మవారి శోభా యాత్ర ఊరేగింపు మెళ తాలతో మహిళలచే దాండియా కోలటలతో, యువకుల ఆటపాటలతో, బాణసంచా కాలుస్తూ ఊరేగింపు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి కుంభం, ఖడ్గలు, అనంతరం అమ్మవారి వద్ద ఏర్పాటు చేసిన లడ్డూను వేలం పాట నిర్వహించారు. 82 116 రూపాయలకు ఇప్పపహాడ్ బాలస్వామి దక్కించుకున్నారు, దేవాలయ చైర్మన్, ఉత్సవ కమిటీ సభ్యులు సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అమ్మవారిని 10 రోజులపాటు వివిధ రూపాల్లో అలంకరించిన అమ్మవారిని చీరలను వేలం పాట నిర్వహించారు, ఈ వేలం పాటలో ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీ పడి చీరలను దక్కించుకున్నారు, వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రధాన కూడళ్లలో రాత్రి వరకు కూడా అమ్మవారి శోభా యాత్ర కన్నుల పండగ సాగింది, నరసింహ స్వామి, హిరణ్య కశిపుడు పాత్రలు అందరినీ ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబు తరుణ్, ఉత్సవ కమిటీ సలహాదారులు వాస శేఖర్ తదితరులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు తదితరులు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**మాగనూర్ సూర్య న్యూస్ :** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఎస్సై అశోక్ బాబు తెలిపారు. మండలంలోని అడవి సత్యారం గ్రామంలో శనివారం రాత్రి సుమారు 11 గంటల 30 నిమిషాల సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు బ్లూకోల్ట్ 100 డ్యూటీ లో ఉన్న కానిస్టేబుల్స్ కృష్ణ ప్రసాద్ ,ఆనంద్ కు 100 డైయాల్ కు ఫోన్ రావడంతో ఘటన స్థలాన్ని చేరుకుని పరిశీలించగా అడవి సత్యారం వాగు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను ఆపి తనిఖీ చేయగా ఎలాంటి అనుమతులు లేకుండ అక్రమంగా ఇసుక తరలిస్తుండటంతో ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించిన్నట్లు తెలిపారు. అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కాజామోళ్ళ అనిల్, యాజమాని గుడిసె అంజప్ప లపై చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో చట్ట విరుద్ధంగా ఎవరైనా ఇసుక,మొర్రం తరలించిన కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

# పత్తి చేను బాట పడుతున్న విద్యార్థులు

- దసరా సెలవులు ముగిసిన పాఠశాలలకు వెళ్ళని వైనం
- ప్రైవేట్ వాహనాల్లో కెపాసిటీకి మించి పిల్లలను కూలీలను ఎక్కించుకుని తరలింపు

**లింగాల, సూర్య న్యూస్:** దసరా సెలవులు ముగిసినప్పటికి పాఠశాలల బాట పట్టవలసిన విద్యార్థులు పత్తి చేల బాట పడుతున్నారు. లింగాల మండలంలోని కోమటికుంట,సురాపూర్ లింగాల్, అంబటిపల్లి తో పాటు బల్మూరు మండలంలోని బల్మూరు అనంత వరం,గోదల్, కొండనాగుల, మైలారం, నర్సాయిపల్లి గ్రామాల నుండి ప్రతిరోజు ఉదయం లింగాల మండలం రాంపూర్ స్టేజి మీదగా 30 నుంచి 50 వాహనాల దాకా కెపాసిటీ కన్నా అధికంగా కూలీలను, విద్యార్థులను ఎక్కించుకొని పత్తి చేల పనికి తరలిస్తున్న సంబదిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా వందల మంది విద్యార్థులు పాఠశాలలకు వెళ్లకుండా పత్తి చేను బాట పడుతున్నారు. దూర ప్రాంతాల నుంచి బాల కార్మికులను, విద్యార్థులను, మహిళలను, కూలీలను తెలకపల్లి మండలం లక్నారం, దాస్ పల్లి, గౌరారం, తెలకపల్లి, గౌరేడ్డిపల్లి. పెద్దూర్, జంగమోని పల్లి, గోలగుడం తదితర గ్రామాల శివారులోని పత్తి చేనుల్లో కూలి పని చేయడానికి వెళు న్నారు. పనిచేస్తే డబ్బులు వస్తాయని యరచూపి పత్తి చేనుల యజమానులు మైనర్లచే పత్తి చేనులో పనులు చేయించుకుంటు విద్యార్థుల భవిష్యత్తును పనంగా పెడుతున్నారు. దసరా సెలవులు ముగిసి పాఠశాలలు, వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు పునః ప్రారంభమైనప్పటికీ కుటుంబ సభ్యుల ఒత్తిడితో విద్యార్థులు బడికి వెళ్లకుండా పత్తి చేల బాట పడుతున్నారు. ప్రతి ఏటా అక్టోబర్ మాసంలో విద్యార్థులు పాఠశాలకు వెళ్లకుండా 50% విద్యార్థులు పాఠశాలకు గైరాజర్ అవుతున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని ఒకవైపు విద్యాశాఖ అధికారులు తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ మళ్లీ యధావిధిగా విద్యార్థులు డ్రాపౌటాయి పత్తి చేల బాట పడుతున్నారు. జిల్లా స్థాయిలో విద్యాశాఖ జిల్లా, బాలల హక్కుల పరిరక్షణ కమిటీ, చైల్డ్ హెల్ప్ లైన్, స్వచ్ఛంద సంస్థలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఉన్న చట్టాలు కాగితాలికే పరిమితం అవుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని చట్టాలు చెబుతున్నప్పటికీ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అవగాహన ప్రచారాలు వస్తున్నప్పటికీ పత్తి చేల యజమానులలో మార్పులు రావడం లేదు. అదేవిధంగా గత సంవత్సరంలో కార్మిక శాఖ నుండి పత్తి చేలలో తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేసినప్పటికీ మళ్లీ పత్తి చేల యజమానులు 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటున్నారు.



అదేవిధంగా గత సంవత్సరంలో పోలీసు విద్యాశాఖ స్వచ్ఛంద సంస్థలు తనిఖీలు నిర్వహించి వారిని విముక్తి కల్పించి పాఠశాలలో చేర్పించిన సంఘటనలు ఉన్నాయి. అయినప్పటికీ వాహన యజమానులు, పత్తి చేల యజమానులు అధికారుల మాటలు బేఖాతరు చేస్తున్నారు. ఒక్కొక్క ఆటోలో 30 మందికి పైగా విద్యార్థులు కెపాసిటీ కన్నా ఎక్కువగా వెళుతుంటే రవాణా శాఖ, పోలీస్ శాఖ అధికారులు వీరిపై చర్యలు తీసుకోవడం లేదని గ్రామాలలో ప్రజలు చర్చించుకుంటున్నారు.



**కెపాసిటీ కన్నా అధికంగా ఎక్కించుకుంటే కేసు నమోదు చేస్తాం - ఎస్సై వెంకటేష్ గౌడ్ :** ప్రధాన రహదారుల్లో పోలీస్ సిబ్బంది తనిఖీలు చేపట్టినాము. ప్రవేట్ వాహణాల యజమానులు, డ్రైవర్లు రోడ్డు భద్రత నిబంధనలను పాటిస్తూ కెపాసిటీకి మించి ప్రయాణికులను, కూలీలను ఎక్కించుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. బాల కార్మిక వ్యవస్థ చట్ట వ్యతిరేకమని, బడిలో ఉండాల్సిన పిల్లలచేత పనులు చేయించుకున్న యజమానులపై అదేవిధంగా పత్తి చేనులకు పనుల కోసం తరలిస్తే వాహనాల యజమానులపై చట్టప్రకారంగా చర్యలు తప్పవు.



**బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై గ్రామాల్లో అవగాహన, పాఠశాలలో విద్యార్థుల ఉపస్థితి పెరిగే విధంగా చర్యలు**

**- మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్**

బాల్యం పిల్లల హక్కు అని, వారి స్వేచ్ఛకు భంగం కలిగించరాదు. బడిఈడు పిల్లలు బడిలో చదువుకోవాలి. పిల్లల ఉజ్వల భవిష్యత్తును బుగ్గి పాలు చేస్తూ పనుల్లో పెట్టుకొని బాల కార్మికులుగా మార్చడం తగదు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం గ్రామాలలోని పాఠశాల అమ్మ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నాం. పాఠశాలలో విద్యార్థుల ఉపస్థితి పెరిగే విధంగా చర్యలు చేపట్టినాము.

## ఐజ మండలంలో గడపగడపకు బిజెపి చేరుకుంది

**- ఐజ మండల బిజెపి అధ్యక్షులు గోపాలకృష్ణ**



**ఐజ సూర్య న్యూస్ :** ఆదివారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం మూగొనిపల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో గడపగడపకు బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ దేశంలో ప్రతి గ్రామానికి నేరుగా బడ్జెట్ వేస్తున్న ప్రభుత్వం మన బిజెపి ప్రభుత్వం అందులో పథకాలు సిసి రోడ్లు రైతు వేదికలు కరోనా నుంచి ఉచిత సన్న బియ్యం పంపిణీ ఆయుష్మాన్ భారత్ అంగన్వాడి సెంటర్లకు గర్భిణీలకు మరియు చిన్నారులకు పౌష్టికాహారం ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధి గ్రామాలలో ఒకటి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం స్వచ్ఛభారత్ మరుగుదొడ్లు ఇలా గ్రామంలో ప్రతి సంక్షేమ పథకం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే బడ్జెట్ కాబట్టి అదే విధంగా దేశ భద్రత విషయంలో సింధూర్ విజయం ఆర్థికంగా ప్రపంచంలోనే అన్ని దేశాలకు దీటుగా దినదిన అభివృద్ధి జరుగుతూ పల్లెలను పట్టణాలను దేశాన్ని చాలా తక్కువ సమయంలో అభివృద్ధి చేసి చూపిస్తున్నటువంటి ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం ఇలా చెప్పుకుంటూ పోతే భారతీయ జనతా పార్టీ భారత దేశంలో 140 కోట్ల ప్రజలకు మంచి ఆర్థిక సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం కాబట్టి రేపు రాబోయే స్థానిక ఎంపిటిసి జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను కచ్చితంగా గెలిపిస్తామని ప్రజలే స్వచ్ఛందంగా ముక్తకంఠంతో తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముగొనిపల్లి బూత్ అధ్యక్షులు కురువ పరశురాముడు వీరాంజనేయులు తిరుమలేష్ రాజు సవరన్న ప్రవీణ్ మరియు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## టెట్ పై గందరగోళం సృష్టించొద్దు

**- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి**



**పాలమూరు సూర్య న్యూస్:** టెట్ పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గందరగోళం సృష్టించొద్దని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి అన్నారు. ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేస్తున్న టెట్ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బాధ్యతయుత ఉపాధ్యాయ సంఘంగా టెట్ పై సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేశామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావాల్చిన పి. ఆర్.సి, డి. ఏ లు వెంటనే విడుదల చేయాలని,ఉద్యోగ,ఉపాధ్యాయులకు సమగ్ర ఆరోగ్య విధానం రూపొందించి, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, పెండింగ్ బిల్లులను త్వరగా క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు సింహాచలం,ఎం వెంకటప్ప, అసంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె రవికుమార్, వెంకటేష్, సీనియర్ నాయకులు కే రామదాస్, సభ్యులు పాల్గొన్నారు.


**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,

నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757